క్లుప్తంగా

సుబ్రహ్మణ్య స్వామి ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకుడు

బొబ్బిలి: పట్టణంలోని దాడితల్లి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు పిండిప్రోలు మణికుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి, సుబ్రహ్మణ్య స్వామికి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కళాకారులకు సత్కారం



సత్కారాలు పొందిన కళాకారులతో నిర్వాహకులు

బొబ్బిలి: స్థానిక శ్రీకళాభారతి ఆడిటోరియంలో సోమరాజు స్మారక నిధి అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుతవల్లి ఆధ్వర్యంలో పలువురు కళాకారులను మంగళవారం ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో కళాసేవ చేస్తున్న కె.బాబూరావు, బొంతలకోటి శంకరరావు, బారు వెంకటరమణ, తేలు శ్రీనివాసరావులను సముచిత రీతిన సత్కరించారు. శ్రీకళాభారతి అధ్యక్షుడు సిద్ధా సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, పుల్లెల శ్రీనివాసరావు, మాటూరి విజయలక్ష్మి, బొమ్మినాయుని తిరుపతిరావు, ధూపం వాసు, అలమండ రామమూర్తి, దాసరి వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

రాజాం సిటీ: పట్టణంలోని కస్పావీధిలో స్థానిక వికాసతరంగిణి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 130 మంది మహిళలు పాల్గొని వీధిని రంగవల్లులతో తెలుగుదనం ఉట్టిపడేలా అందంగా అలంకరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన చలపాక మౌనిక, బి.మౌనిక, కె.పుష్పలతలకు ప్రముఖ వైద్యాధికారి గార సూర్యశైలజ చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా జి.లక్ష్మి, మాధవి, పద్మశ్రీ, ప్రసన్న, వాకచర్ల మణి, మాధురిలు వ్యవహరించారని వికాసతరంగిణి అధ్యక్షులు టీటీవీ రమణమూర్తి తెలిపారు.

ప్రతి ఒక్కరూ సహకరించాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

రేగిడి: సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని ఎస్సై ఇ.శ్రీనివాసరావు కోరారు. మండలంలో చాటాయివలస, ఉప్పర్నాయుడువలస, అక్కన్నఅగ్రహారం, వండానపేట తదితర గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, మద్యం, మత్తు పదార్థాలు విక్రయించేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

24మద్యం బాటిల్స్‌తో వ్యక్తి అరెస్ట్

వంగర: మడ్డువలస జంక్షన్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వైవీ జనార్దన్ మంగళవారం తెలిపారు. రేగిడి మండలంలోని కొండవలస గ్రామానికి చెందిన వ్యక్తి 24 మద్యం బాటిల్స్ తరలిస్తుండగా పట్టుకుని బాటిల్స్ స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై చెప్పారు.

పర్సు ఇచ్చాం.. ఓటేయండి!

- బొబ్బిలి కూటమి అభ్యర్థి తీరు

బొబ్బిలి: ఎన్నికల వేళ బొబ్బిలి కూటమి నాయకులు ప్రలోభాలకు తెరతీశారు. మంగళవారం రాత్రి పర్సులు పంపిణీ చేశారు. పర్సు ఇచ్చాం.. ఓటేయండంటూ కొందరిపై హుకుం జారీ చేశారు. దీనిపై పలువురు ఇదేమి ఎన్నికల గోల 'నాయనా' అంటూ గుసగుసలాడడం గమనార్హం. మరోవైపు కొత్త ఓటర్లను ఎరవేసేందుకు బుధవారం ఓ ప్రముఖ హోటల్‌లో భోజనాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు సమాచారం. అధికారంలోకి వస్తే ప్రజలకు మంచిచేస్తాం.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం.. సమస్యలను పరిష్కరిస్తాం.. అందుబాటులో ఉంటాం.. ఓటేయండని విన్నవించకుండా.. పర్సులు, భోజనాలు పెట్టి ఓటర్లను ప్రలోభపెట్టడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. 58 నెలల పాటు సంక్షేమ, అభివృద్ధి పాలన అందించి ఇంటింటికీ వెళ్లి మీకు మంచిచేశామని నమ్మితే ఓటు వేయండని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ప్రచారం చేస్తుండగా... మీకు ఇదేమి పని'నాయనా' అంటూ టీడీపీ అభ్యర్థి తీరును ఓటర్లు తప్పుబడుతున్నారు. పర్సులకు ఓటు అమ్ముకోవాలా అంటూ కొందరు ప్రశ్నించినట్టు తెలిసింది.

వేడుకగా ఉగాది

తెలుగు వారి సంప్రదాయ పండుగ ఉగాదిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరుకుంటూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రైతులు తమ పొలాల్లో ఏరువాక కార్యక్రమం నిర్వహించి పొలం పనులు ప్రారంభించారు. ఉగాది పచ్చడితో పాటు పిండివంటలు తయారు చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు. గ్రామాల్లో దేవాలయాలు, రచ్చబండల వద్ద వేదపండితులు పంచాంగ పఠనం చేశారు. ఈ ఏడాది వివిధ రాశిఫలాలు, ఆదాయ వ్యయాలు, పంటలు, వర్షాలు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉంటాయో వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్ బొబ్బిలి/రాజాం



బొబ్బిలి: రాజచెరువువలసలో ఉగాది వేడుకల్లో సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారుల సందడి



బాడంగి: భీమవరంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు ఆయపిల్ల రామశాస్త్రి



తెర్లాం: బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు ఉగాది పచ్చడి పంచిపెడుతున్న సిబ్బంది



రాజాం: పెనుబాకలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న జెడ్పీటీసీ బండి నర్సింహులు, తదితరులు



వంగర: బాగెంపేటలో పంచాంగ శ్రవణం



తెర్లాం: కుసుమూరులో రామాలయం వద్ద పంచాంగ శ్రవణం చేస్తున్న గ్రామస్తులు



రాజాం సిటీ: బొద్దాంలో పంచాంగ శ్రవణానికి హాజరైన గ్రామస్తులు



వంగర: సంగాంలోని సంఘమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రేగిడి: వన్నలిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



రామభద్రపురం: మిర్తివలస రామమందిరంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామపెద్దలు

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

రాజాం: పట్టణంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం జోరుగాసాగుతోంది. మల్లయ్యపేట, హరిజనవీధి, మాదిగవీధి సచివాలయాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ తరఫున ఆయన కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి డాక్టర్ రాజేష్‌ను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే వస్తుందని, రాజాం ఎమ్మెల్యేగా రాజేష్‌ను గెలిపించడం ద్వారా ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, పార్టీ



మాదిగవీధిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, తలే రమ్య, ప్రేమ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, పార్టీ నాయకులు దూబ గోపాలం, జేసీబీ శ్రీను, సింబాల రాము, దిలీప్, భవనా, యందవ చిన్న, పైల ఏసురత్నం, కోల్లా రమ్య, యందవ సుశీల తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా..

రాజాం: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్ ఆస్పత్రుల కంటే మెరుగ్గా మారాయి. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస వసతులు లేక రోగులు ఇబ్బందులు పడేవారు. వార్డుల్లో సరిపడా బెడ్స్ ఉండేవి కావు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మారిపోయాయి. రాజాం సీహెచ్‌సీలో 20 పడకలను అందుబాటులోకి వచ్చాయి. పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించడం జరిగింది. రోగులకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయి. ఆస్పత్రిలోని వార్డులన్నీ కార్పొరేట్ ఆస్పత్రుల మాదిరిగా దర్శనమిస్తున్నాయి.



కార్పొరేట్ ఆస్పత్రి మాదిరిగా కనిపిస్తున్న రాజాం ఏరియా ఆస్పత్రి వార్డు

తీరిన తాగునీటి కష్టాలు



పెనుబాకలో ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్లు

రాజాం: పెనుబాక గ్రామస్తుల తాగునీటి కష్టాలు తీరిపోయాయి. జల జీవన్ మిషన్ ద్వారా రూ.40 లక్షలతో గ్రామంలోని ఇంటింటికీ ప్రభుత్వం తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేసింది. గ్రామంలోని 700 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేశామని, మరో 230 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని పంచాయతీ సర్పంచ్ బండి బోడమ్మ తెలిపారు. ప్రస్తుతం పనులు చురుగ్గా జరుగుతున్నట్టు చెప్పారు. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించే దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం 'అంతకాపల్లి'

- ఐదేళ్లలో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి
- రూ.32.05 కోట్లతో సంక్షేమం, మౌలిక వసతుల కల్పన



రూ.43.06 లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయ భవనం



అంతకాపల్లి గ్రామ పంచాయతీ

రాజాం: మండలంలోని అంతకాపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసి చూపించింది. ఈ ఐదేళ్లలో పంచాయతీ పరిధిలోని అంతకాపల్లి, మొగిలివలస గ్రామాల్లో రూ.32.05 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గ్రామంలో రూ.43.06 లక్షలతో సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ.20.08 లక్షలతో వైఎస్సార్ క్లినిక్, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.10 లక్షలతో గ్రామంలో సీసీరోడ్లు, మురుగుకాలువలు నిర్మించారు. 14వ, 15వ ఆర్థిక సంఘ నిధులు, జెడ్పీ, మండల పరిషత్, పంచాయతీ నిధుల్లోని రూ.1,67,49,560లతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పంచాయతీలో ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ కింద అంతకాపల్లిలో రూ.52.80 లక్షలు, మొగిలివలసలో రూ.68.20 లక్షలతో రక్షిత పథకాల ట్యాంకులు నిర్మిస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నాడు–నేడు ద్వారా రూ.71,33,866 లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇవి కాకుండా గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు డీబీటీ విధానం ద్వారా 7,599మందికి రూ.21,59,03,950లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయగా.. నాన్ డీబీటీ విధానంలో 2,158 మందికి రూ.7,09,48,528లు లబ్ధి చేకూరింది. మొత్తంగా 9,757 మందికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి జరిగింది.



రూ.52.80 లక్షలతో నిర్మిస్తున్న రక్షిత మంచి నీటి పథకం ట్యాంక్



రూ.23.01 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం



రూ.6 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైనేజీ



వంజరాపుపేట నుంచి అంతకాపల్లికి నిర్మించిన బీటీరోడ్డు

గ్రామీణ రోడ్లకు మహర్దశ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టింది. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి గ్రామీల్లో సీసీరోడ్లు, కనెక్టింగ్ రహదారులను నిర్మించింది. గత టీడీపీ ప్రభుత్వం గ్రామీణ రహదారుల నిర్వహణను గాలికొదిలేయడంతో గుంతలు పడి అధ్వానంగా తయారయ్యాయి. ఆయా రోడ్లపై ప్రయాణం నరకయాతనను తలపించేది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామీణ రహదారుల నిర్మాణం, అభివృద్ధికి పెట్టపీట వేసింది. పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో సీసీరోడ్లు, బీటీరోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టారు. ప్రయాణ కష్టాలు తీరడంతో ప్రజలు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తెర్లాం: కొత్తపేట జంక్షన్ నుంచి అరసబలగకు నిర్మించిన బీటీరోడ్డు



తెర్లాం: నందిగాం నుంచి అంట్లవార వరకు నిర్మించిన తారురోడ్డు



రాజాం: రూ.1.83 లక్షలతో కంచరాం నుంచి కొత్త కంచరాం గ్రామానికి వేసిన సీసీరోడ్డు



సంతకవిటి: జీజీఎంపీ నిధులు రూ.3 లక్షలతో కొండగూడెం నుంచి సంతకవిటి-ఉంగరాడ మెట్ట ప్రధాన రహదారిని కలుపుతూ నిర్మించిన సీసీరోడ్డు



రాజాం: కంచరాంలో రూ.4 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మురుగుకాలువలు



తెర్లాం: సోమిదవలస జంక్షన్ నుంచి పణుకువలస వరకు నిర్మించిన బీటీరోడ్డు



రామభద్రపురం: సాలూరు, కొట్టక్కి జంక్షన్ నుంచి కొట్టక్కి గ్రామానికి రూ.25 లక్షలతో అంచనా వ్యయంతో నిర్మించిన బీటీరోడ్డు



రామభద్రపురం: గొల్లలపేట, జోగిందొరవలస మీదుగా కర్రిందొరవలసకు కొత్తగా నిర్మించిన బీటీరోడ్డు



తెర్లాం: తెర్లాం పీహెచ్‌సీ జంక్షన్ నుంచి లింగాపురం వరకు నిర్మించిన తారురోడ్డు



సంతకవిటి: గోళ్లవలస పంచాయతీ మద్దూరు రామయ్య అగ్రహారంలో జీజీఎంపీ నిధులతో నిర్మించిన సీసీరోడ్డు



రేగిడి: తోకలవలస గ్రామానికి రూ.1.43 కోట్లతో నిర్మించిన బీటీరోడ్డు